www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

బుధవారం 20, ఆగస్టు 2025 పేజీలు: 04



# నల్లమలలో కుండపోత వాన

## శ్రీశైలం ప్రధాన ఘాట్ రోడ్డుపై విరిగిపడ్డ కొండ చరియలు

## స్తంభించిన ట్రాఫిక్ - ప్రమాదం నుంచి బయటపడ్డ ప్రయాణికులు

ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఆగస్టు 19:

నల్లమల్ల అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌లో గత మూడు నాలుగు రోజుల నుండి కుండపోతల భారీ వర్షం పడడం పట్ల ప్రధాన రోడ్లన్నీ చిత్తడి చిత్తడిగా మారాయి. మంగళవారం శ్రీశైలం బ్రహ్మగిరి మధ్య ప్రధాన ఘాటు రోడ్డు మార్గంలో ఒక్కసారిగా కొండ చేరియలు విరిగిపడడం జరిగింది. శ్రీశైలం డ్యాం పది గేట్లు ఎత్తి 14 అడుగుల మేర వరద నీటిని ఎత్తులో ప్రాంతానికి తరలిస్తుండడంతో డ్యాం అందాలను తిలకించేందుకు భక్తులు, ప్రయాణికులు, ఆయా గ్రామాల ప్రజలు తండోపతండాలుగా తరలివస్తున్నారు. ఒక్కసారిగా ఎడతెరిపిలేని వర్షాలు పడడం పట్ల ప్రధాన ఘాటు మార్గం చిత్తడిగా అయ్యి ఒక్కసారిగా కొండ చేరియలు విరిగి పడ్డాయి. ఘాటు మలుపులో యాత్రికుల రద్దీ అధికం కావడం వల్ల పెద్ద ప్రమాదమే తప్పిందని ప్రయాణికులు అంటున్నారు. ప్రధాన రోడ్డు మార్గం పై కొండ చేరియలు విరిగిపడడం పట్ల భారీ ట్రాఫిక్ జామ్ తలెత్తింది. ట్రాఫిక్ నియంత్రించేందుకు అమ్రాబాద్, ఈగలపెంట పోలీసులు ప్రయత్నాలు చేపడుతున్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చే భక్తులు, ప్రయాణికులు వాతావరణానికి అనుకూలంగా మలుచుకొని రావాలని పోలీసు అధికారులు పిలుపునిచ్చారు. ఘాటు రోడ్డు మార్గంపై ఎవరు కూడా అతి ఉత్సవ వేగంతో వెళ్లరాదని సూచించారు.



2వ పేజీ..

# మన్నెవారిపల్లి హై లెవల్ బ్రిడ్జి ఏర్పాటు కోసం సీఎంను కలిసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

# అకాల వర్షాలతో ప్రాణనష్టం జరగకుండా చర్యలు చేపట్టాలి

- అధికారులను ఆదేశించిన ఇన్చార్జి కలెక్టర్ విజయేందిర బోయి

వనపర్తి ప్రతినిధి, (నేటి ఫోకస్‌న్యూస్):

విస్తారంగా వర్షాలు కురిసి ప్రాజెక్టులు, చెరువులు, కాలువలు పొంగి పొర్లుతున్నందున ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని వనపర్తి జిల్లా ఇంచార్జి కలెక్టర్ విజయిందిర బోయి అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ సరళా సాగర్, మిగతా 2లో..





# అకాల వర్షాలతో ప్రాణనష్టం జరగకుండా చర్యలు చేపట్టాలి







(మొదటిపేజీ తరువాయి..)

రామన్ పాడ్ ప్రాజెక్టులను సందర్శించి సైఫన్ గేటు ద్వారా, క్రస్ట్ గేటు ద్వారా ప్రవహిస్తున్న వరద ఉధృతిని పరిశీలించారు. సరళాసాగర్ ప్రాజెక్టుకు వరద ఎక్కడి నుండి వస్తుంది, ప్రాజెక్టు నుండి వెళుతున్న నీరు ఎక్కడికి చేరుకుంటుంది, ప్రమాదకర కాజ్ వే లు, కాలువలు ఎక్కడెక్కడ పొంగిపోర్లుతున్నాయి ప్రజలు వాటిని దాటకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారు అనే వివరాలను అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్య నాయక్ ను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు కాలువలు దాటకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన చోట పోలీస్ సిబ్బందిని పెట్టాలని ఆదేశించారు. వరుసగా ఎడతెరపి లేని వర్షాల కారణంగా మట్టి మిద్దెలు, ప్రహరీలు, శిథిలావస్తలో ఉన్న ఇళ్లు కూలిపోయే ప్రమాదం ఉంటుందని, అలాంటి వాటిని గుర్తించి కుటుంబాలను ఖాళీ చేయించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల గ్రామాలు, నది పరివాహక ప్రాంతాల ప్రజలు జాగ్రత్తగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ఖీమ్య నాయక్, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఇన్చార్జి యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, డీఎస్పీ వెంకటేశ్వర రావు, ఇరిగేషన్ ఎస్.ఈ. చంద్రశేఖర్, ఈఈ జగన్మోహన్, తహశీల్దార్లు జె.కే. మోహన్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.




## మన్నెవారిపల్లి హై లెవల్ బ్రిడ్జి ఏర్పాటు కోసం సీఎంను కలిసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి (నేటి ఫోకస్న్యూస్) చారకొండ వెంకటేష్ ఆగస్టు 19:**

అచ్చంపేట మండల పరిధిలోని మన్నె వారి పల్లి గ్రామ సమీపంలో ఉన్న ఐలవలు వంతెన నిర్మాణం కొరకు మంగళవారం తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నివాసంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. అచ్చంపేట మండల పరిధిలో ఉన్న మన్నె వారి పల్లి గ్రామ సమీపంలో ప్రధాన దుందుభి కాలువ వంతెన నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి దృష్టికి ఒక లేఖ ద్వారా ఇవ్వడం జరిగింది. అదేవిధంగా అచ్చంపేట పట్టణంలో బాలుర జూనియర్ కాలేజీకి నూతనంగా కొత్త భవనం ఏర్పాటు చేయాలని సీఎంను కోరారు. సీఎం రేవంత్ రెడ్డి అందుకు సానుకూలంగా స్పందించారని వెంటనే బ్రిడ్జి నిర్మాణం అనుమతులు మంజూరు, జూనియర్ కాలేజ్ కొత్త భవన నిర్మాణం కొరకు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. నియోజకవర్గంలో ఉన్నటువంటి ముఖ్యమైన అభివృద్ధి పనులపై ముఖ్యమంత్రి దృష్టికి పలు నివేదిక ద్వారా అందజేశారు. త్వరలోనే ఒక్కొక్కటిగా పరిష్కరించే దిశగా ముందుకు వెళ్తానని చెప్పారన్నారు అదేవిధంగా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని కలిసిన ఎమ్మెల్యే వంశీకృష్ణ.... అచ్చంపేట నియోజకవర్గం లో ఇరిగేషన్ ప్రాజెక్టులకు సంబంధించిన వాటిపై మంత్రి దృష్టికి తీసుకురావడం జరిగింది. అచ్చంపేట మండలం మన్నె వారి పల్లి వద్ద నిర్మాణం కొరకు మంత్రికి వినతి పత్రం అందజేయడం జరిగింది. నియోజకవర్గం లోని గత నాలుగైదు రోజుల నుండి ఎడతెరిపిలేని భారీ వర్షాలకు వాగులు, వంకలు పొంగి ప్రవాశించడం వల్ల ప్రధాన రోడ్లన్ని జలాశయం మారడంతో రాకపోకలకు అంతరాయం తలెత్తుతుందని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించారు. మన్నె వారి పల్లి హై లెవెల్ బ్రిడ్జి మొదలైన నాటిపైన ప్రణాళికలు సిద్ధం చేసి వెంటనే అందజేయాలని సంబంధించిన శాఖల అధికారులకు ఆదేశించారు.

## తెలుగు వాళ్లు ఏకమవ్వాలి

- సుదర్శన్ రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత ప్రతీ తెలుగువాడిపై ఉంది
- సుదర్శన్ రెడ్డిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించడం తెలుగు వారికి దక్కిన గౌరవం
- చంద్రబాబు, కేసీఆర్, పవన్ కల్యాణ్ మద్దతు ఇవ్వండీ
- కాంగ్రెస్ అభ్యర్థి కాదు.. ఆయన ఇండియా కూటమి ప్రతిపాదించిన న్యాయ నిపుణుడు
- ఆయనకు ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేదు: సీఎం రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, (నేటి ఫోకస్న్యూస్)-ఆగస్టు19:**

ఇండియా కూటమి నుంచి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పేరును ఖరారు చేసిన విషయం తెలిసిందే. వైస్ ప్రెసిడెంట్ క్యాండిడేట్‌గా తెలంగాణకు చెందిన సుదర్శన్‌రెడ్డి పేరును ప్రకటించడం అభినందనీయమని సీఎం రేవంత్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. రంగారెడ్డి జిల్లాకు చెందిన సుదర్శన్ రెడ్డి ఏ రాజకీయ పార్టీకి చెందడం లేదని ఆయన ఇండిపెండెంట్ ఎక్స్పర్ట్ కమిటీ చైర్మన్ అని తెలిపారు. 1991లో ప్రధాని రేసులో ఉన్న పీవీ నరసింహారావు నంద్యాల ఎంపీగా పోటీ చేసినపుడు.. ఆ సమయంలో ఎన్టీఆర్ మద్దతు ఇచ్చిన సందర్భాన్ని గుర్తుచేశారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డిని ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించడం రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల గౌరవాన్ని పెంచిందని, పీవీ నరసింహారావు తర్వాత ఒక తెలుగువాడిని ఆ స్థాయిలో రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించడం గర్వకారణమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. సుదర్శన్ రెడ్డి రాజకీయాలకు అతీతంగా వ్యవసాయ కుటుంబంలో జన్మించిన తెలంగాణ బిడ్డని, ఆయన గెలిపించాల్సిన బాధ్యత ప్రతి తెలుగువాడిపై ఉందని సీఎం తెలిపారు. తెలుగు ప్రజలు ఏకం కావాల్సిన సందర్భం ఇది అని, మనమంతా ఏకైకంగా ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. ఎన్డీఏ కూటమి ఓటు చోరీకి పాల్పడి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోందని, మరోవైపు మహాత్ముల స్పూర్తి తో రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు పోరాడుతున్న ఇండియా కూటమి ఉందని వ్యాఖ్యానించారు. ఉభయ రాష్ట్రాల్లోని అన్ని పార్టీలకు, ముఖ్య నేతలకు సుదర్శన్ రెడ్డిని గెలిపించడానికి సహకరించమని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, మాజీ సీఎం కేసీఆ ర్, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కమ్యూనిస్టు నాయకులు, ఉభయ రాష్ట్రాల బీజేపీ ఎంపీలు సుదర్శన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని కోరారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి చెందినవారు కాదని ఆయన ఇండియా కూటమి ప్రతిపాదించిన న్యాయ నిపుణుడు అని కూడా తెలిపారు.

# యూరియా పక్కదారి పట్టకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి






## -ఇన్చార్జ్ కలెక్టర్ విజయేందిర బోయి

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

యూరియా పక్కదారి పట్టకుండా రైతులకు అవసరమైన మేరకు అందే విధంగా చూడాలని జిల్లా ఇంచార్జి కలెక్టర్ విజయిందిర బోయి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో రెవెన్యూ, వ్యవసాయ, మార్కెటింగ్, పోలీస్ శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ప్రస్తుతం 2500 మెట్రిక్ టన్నుల యూరియా, ఇతర కాంప్లెక్ ఎరువులు నిల్వ ఉన్నాయని, క్రమం తప్పకుండా యూరియా వస్తుంది కాబట్టి రైతులు అనవసరంగా ఆందోళన పడి అవసరానికి మించి కొనాల్సిన అవసరం లేదన్నారు. మునుముందు యూరియా దొరకదనే ఆలోచనతో రైతులు ఎగబడి కొనాల్సిన అవసరం లేదని యూరియా ప్రతి వారం వస్తూనే ఉంటుందన్నారు. ఈ విషయాన్ని రైతులకు అవగాహన కల్పించి ప్రస్తుతం ఉన్న అవసరం మేరకు మాత్రమే కొనుక్కునే విధంగా చూడాల్సిన బాధ్యత వ్యవసాయ అధికారులపై ఉందన్నారు. అదేవిధంగా క్రమం తప్పకుండా యూరియా కొంటున్న వారి వివరాలు వారికి అమ్ముతున్న వారి వివరాలు తెలుసుకోవాలని సూచించారు. యూరియా రైతుల వ్యవసాయ సేద్యానికి తప్ప ఇతర అవసరాలకు ఎట్టి పరిస్థితుల్లోను తరలించడానికి వీలు లేదని తెలిపారు. పోలీస్, రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయం చేసుకుంటూ యూరియా డీలర్ షాపులను, సొసైటి గోదాములు తనిఖీ చేస్తూ ఉండాలని ఆదేశించారు. బ్లాక్ మార్కెట్ పై టాస్క్ ఫోర్స్ ద్వారా ప్రత్యేక నిఘా పెట్టాలని ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఇన్చార్జ్ యాదయ్య, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్, డీఎస్పీ వెంకటేశ్వరరావు, కోపరేటివ్ శాఖ అధికారి ప్రసాద్ రావు, ఏడిఏ లు, మార్కెటింగ్ శాఖ అధికారి స్వరణ్ సింగ్, రవాణా శాఖ అధికారి మానస తదితరులు సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు.

# పదోన్నతులు, బీమా సమస్యలు పరిష్కరించాలి

## సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు కడారి

ఫోకస్ న్యూస్ కౌడిపల్లి ఆగస్టు 19:



ఆశ వర్కర్లకు రూ.18 వేలు ఫిక్స్ వేతనం నిర్ణయించాలని, పదోన్నతులు బీమా, పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత తదితర సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు కడారి డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం కౌడిపల్లి లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని మెడికల్ ఆఫీసర్ శ్రీకాంత్కి వినతి పత్రం అందజేశారు. 2023 సెప్టెంబర్, అక్టోబర్ నెలలో ఆశ వర్కర్లు నిరవధిక సమ్మె సందర్భంగా ఉన్నతాధికారులు నిర్దిష్టమైన హామీలు ఇచ్చారని గుర్తు చేశారు. ఈ హామీల విషయమై అనేకసార్లు రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన పరిష్కారం కాలేదని ఆయన అన్నారు. గత ధర్నాల సమయంలో రూ.50 లక్షల బీమా, పదోన్నతులు, మట్టి ఖర్చులకు 50 వేలు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, సెలవులు, పదోన్నతులు వంటి సౌకర్యాలు కల్పిస్తామన్న హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఏఎన్ఎం, జిఎన్ఎమ్ ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశలకు ఏఎన్ఎం, జిఎన్ఎమ్ పోస్టుల్లో పదోన్నతులు కల్పించాలని, వెయిటేజి మార్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమ్మె, మేనిఫెస్టో ధర్నాల సందర్భంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు.బీమా రూ 50 లక్షలు, మట్టి ఖర్చుల కు రూ.50 వేలు అమలు చేస్తూ,ఉత్తర్వులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 10 న ఇచ్చిన హామీ మేరకు ప్రతి ఆదివారం, పండుగలకు సెలవులు, ఏటా 20 రోజుల వేతనం తో కూడిన క్యాజువల్ సెలవులు,6 నెలలు వేతనం తో కూడిన మెడికల్ సెలవులు వర్తింపచేయాలని కోరారు.%ూచీజ్ూచీజ% తదితర టార్గెట్లను రద్దు చేయాలని విన్నవించారు.ఈ కార్యక్రమంలో శ్యామల, మంజుల, చెన్నమ్మ, అనురాధ, మంజుల, సౌందర్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో గొర్రెల కాపరి మృతి

పెద్దమందడి నేటి ఫోకస్ న్యూస్: పెద్దమందడి



మండల కేంద్రానికి చెందిన గొర్రెల కాపరి మల్లేష్ యాదవ్ (42) విద్యుత్ షాక్ తో మృతి చెందినట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు. మంగళవారం తన గొర్రెల మందను వ్యవసాయ పొలంలో మేపేందుకు వెళ్తుండగా విద్యుత్ వైర్ తగిలి అక్కడికక్కడే మృతి చెందినట్లు ఆయన తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని శవ పంచనామా అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఆయన తెలిపారు. బాధితుడికి భార్యతో పాటు ఇద్దరు పిల్లలు ఉన్నట్లు కుటుంబీకులు తెలిపారు.



# వనపర్తిలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

## -వృద్ధాశ్రమంలో అన్నదానం చేసిన ఫోటో, వీడియో గ్రాఫర్లు

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలో ఘనంగా జరుపుకున్నారు. వనపర్తి పట్టణ ఫోటో, వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లూయిస్ ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగూరే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వల్లబ్ నగర్ లోని వృద్ధాశ్రమంలో అన్నదానం చేశారు.

# గంగమ్మ తల్లికి పూజలు చేసిన మాజీ శాసనసభ్యుడు మదన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ సువాసిని రెడ్డి

నేటి ఫోకస్ న్యూస్ కౌడిపల్లి ఆగస్టు 19.



కౌడిపల్లి మండల కేంద్రంలోని పెద్ద చెరువు మినీ ట్యాంక్ బాండ్ నీటి నిలువ సామర్థ్యం కన్నా అధికంగా రావడం వలన వరద నీటితో అలుగుపరడం తో మదన్ రెడ్డి గంగమ్మకు ప్రతిక్యంగా పూజారి సుమన్ శర్మతో పూజలు చేయించడం జరిగింది. ఇక్కడికి ముఖ్య అతిథులుగా మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ సుహాసిని రెడ్డి , మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్ రెడ్డి, చిన్నం రెడ్డి, డాక్టర్ పురుషోత్తం, దుర్గ గౌడ్ సంతోష్ శాఖయ్య మల్లేశం కిషన్ గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో చేరుకున్నారు

# పుట్టినరోజు వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే సునీత రెడ్డి

కౌడిపల్లి ఆగస్టు 19: నేటి ఫోకస్ న్యూస్



కౌడిపల్లి మండలం తునికిలో జరిగిన ఓ విందు కార్యక్రమానికి నరసాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి హాజరయ్యారు. అనంతరం నల్ల పోచమ్మ అ వ ం ్మ ఎా రి ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పుట్టినరోజు వేడుకల్లో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. బి ఆర్ ఎస్ యువ నాయకుడు ప్రియాంక సందీప్ కుమార్ కుమారుని పుట్టినరోజు వేడుకలకు ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోలా నవీన్ కుమార్, బచ్చల సుధాకర్, మాధవ రెడ్డి, డాక్టర్ పురుషోత్తం, నవీన్ గుప్తా, తదితరులు ఉన్నారు.

# బోనాల పండుగ మహాకమనీయం





**- గ్రామ దేవత ముత్యాలమ్మ కు పండ్లు, పూలు, నైవేద్యం...**

**- బోనం కుండతో ఊరేగింపున మహిళలు...**

**- అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన మాజీ జెడ్పిటిసి డాక్టర్ అనురాధ...**

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రతినిధి (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్ ఆగస్టు 19:

నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ%శీ% అమ్రాబాద్ మండలం మన్ననూర్ అంబేద్కర్ కాలనీలో కన్నుల పండుగగా బోనాలను నిర్వహించుకోవడం జరిగింది. ఈ బోనాల ఉత్సవాలకు దూర ప్రాంతాల నుండి బంధుమిత్రులను పెద్ద ఎత్తున పిలిపించుకోవడం జరిగింది. మంగళవారం మధ్యాహ్నం అంబెడ్కర్ కాలనీ ప్రజలు పెద్ద ఎత్తున రామాలయం గుడి దగ్గరికి బోనంకుండలతోటి మహిళలు చేరుకున్నారు. అక్కడినుండి వందలాది మంది మహిళలతో బోనంకుండ నెత్తినెట్టుకొని బ్యాండు, భజంత్రీలు, బతుకమ్మ కోలాటాలు ఆడుకుంటూ సంబరాన్ని అంటే విధంగా భారీ ర్యాలీ ద్వారా ముందుకు సాగారు. అనంతరం గ్రామ కుల దేవత అయిన ముత్యాలమ్మ ఆలయానికి మహిళలందరూ బోనంకుండతో చేరుకొని అక్కడ స్వామివారికి పండ్లు, పూలు,నైవేద్యం, సమర్పించి అనంతరం కొబ్బరికాయలు కొట్టి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే సతీమణి మాజీ జెడ్పిటిసి అనురాధ హాజరయ్యారు. మహిళలతో బోనంకుండ ఎత్తుకొని ముందుకు సాగారు. తధానంతరం ముత్యాలమ్మకు



పొట్టేలు, మేకలు, కోళ్లను బలిచ్చి మొక్కులు తీర్చుకున్నారు. అంబేద్కర్ కాలంలో దాదాపు బోనాల పండుగ చెయ్యక 17 ఏళ్లు పైబడి అవుతుందని కుల పెద్దలు తెలిపారు. మంగళవారం రోజు ఈ బోనాల పండుగను సంబరాన్ని అంటే సంబరాలుగా ప్రతి ఒక్కరు నిర్వహిస్తున్నారు. కాలనీలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ నిర్వాహకులు దాసరి వెంకటేశ్వర్లు, మంతటి రఘునా, బిజ్జుల రామకృష్ణ, బేడ సాయిలులతో పాటు మరికొంతమంది కమిటీ సభ్యులు ఉన్నారు. గ్రామంలో పెద్దలు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పండుగలు పాల్గొన్నారు.



## సీపీఎస్ రద్దు కోసం మహాధర్నాను విజయవంతం చేద్దాం

**-పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు మిర్యాల సతీష్ రెడ్డి**

**ఉపాధ్యాయుల హక్కుల కోసం పీఆర్టీయూ పోరాటం కొనసాగుతుంది**

పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 19

సీపీఎస్ ఉద్యోగుల పాలిట శాపంగా మారిందని, దానిని రద్దు చేయించే వరకు పోరాటం కొనసాగుతుందని పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు మిర్యాల సతీష్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో పీఆర్టీయూ (టీఎస్) సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మండల అధ్యక్షుడు గంగిశెట్టి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ సతీష్ రెడ్డి, సెప్టెంబర్ 1న పీఆర్టీయూ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్లోని ఇందిరా పార్క్ వద్ద చేపట్టనున్న మహాధర్నాను విజయవంతం చేయాలని ఉపాధ్యాయులను పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా "పింఛన్ విద్రోహ దినం"గా మహాధర్నా నిర్వహించనున్నామని ఆయన తెలిపారు.

సీపీఎస్ వల్ల ఉపాధ్యాయుల భవిష్యత్తు సురక్షితం కాకపోగా, ఆర్థిక భద్రత నశించిపోతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పాత పింఛన్ పద్ధతి (ఓపీఎస్) పునరుద్ధరణ కోసం పీఆర్టీయూ దశలవారీగా ఉద్యమాలను కొనసాగిస్తుందని తెలిపారు. "ఉపాధ్యాయుల ఏకత, కట్టుదిట్టమైన పోరాటమే సీపీఎస్ రద్దుకు మార్గం చూపుతుంది" అని సతీష్ రెడ్డి నొక్కి చెప్పారు.

ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ ప్రధాన కార్యదర్శి సురేష్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు యాకుబ్ పాషా, శ్రీధర్, బాలరాజు, వేణుమాధవ్, విద్యాసాగర్, సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై దాడికి యత్నించిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

**-జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు.**

వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్:



వనపర్తి జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై ఈనెల 17న దాడికి యత్నించిన బిఆర్ఎస్ నాయకులపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ కు కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించే ఓ ఉద్యోగిని ఇష్టానుసారంగా దుర్భాషలాడుతూ వ్యక్తిగత దూషణలకు పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, సమన్వయకర్త లక్కాకుల సతీష్ కుమార్, నాయకులు పాకనాటి కృష్ణ, శరవంద, తిరుపతి రెడ్డి, ఎస్ ఎల్ ఎన్ రమేష్, లతీఫ్, ఫజిల్, అంబటి రమేష్, మధు గౌడ్, వెంకటేష్ పాల్గొన్నారు.

## యూరియా సరఫరాపై రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు



**-వ్యవసాయాధికారి స్వామి నాయక్**

పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 19

మండలంలో ఖరీఫ్ సీజన్కు అవసరమైన యూరియా ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయాధికారి స్వామి నాయక్ రైతులకు భరోసా ఇచ్చారు. మంగళవారం ఆయన తహసీల్దార్, ఎస్సై క్రాంతి కిరణ్తో కలిసి మండల కేంద్రంలోని పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు బజార్ను, పోచంపల్లి, అవుతాపురం గ్రామాల్లో ఏర్పాటు చేసిన ఎరువుల పంపిణీ కేంద్రాలను పరిశీలించారు.

ఈ సందర్శనలో ఎరువుల నిల్వలు, పంపిణీకి సంబంధించిన రికార్డులను స్వయంగా పరిశీలించిన అధికారులు, రైతులతో మాట్లాడారు. వర్షాల కారణంగా రవాణాలో స్వల్పంగా ఆలస్యం జరిగినప్పటికీ, యూరియా కొరత ఎక్కడా లేదని స్పష్టం చేశారు. ఆలస్యంగా వస్తోందని భావించి కొందరు రైతులు నిల్వ చేసుకోవడానికి ప్రయత్నించడంతో పంపిణీ సమయంలో కొంత గందరగోళం తలెత్తిందని పేర్కొన్నారు.

వ్యవసాయాధికారి స్వామి నాయక్ మాట్లాడుతూ, "మండలానికి ఇప్పటి వరకు 720 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేశాం. అదనంగా మరో 40 మెట్రిక్ టన్నులు ఈ రోజు వస్తున్నాయి. రాబోయే రోజుల్లోనూ సరిపడా నిల్వలు చేరుతాయి. కాబట్టి రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. నిత్యం యూరియా అందుబాటులో ఉంటుంది. ఎవరూ అవసరానికి మించి నిల్వ చేసుకోవద్దు" అని విజ్ఞప్తి చేశారు.

రైతులు యూరియా కొరతపై ఎలాంటి భయం లేకుండా, అవసరమైన మేరకు మాత్రమే తీసుకోవాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ సిబ్బంది, స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యూరియా అధిక వాడకం రైతులకు నష్టమే -ఏఓ స్వామి నాయక్

పెద్దవంగర ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు ఆగస్టు 19



రైతులు యూరియాను అధికంగా వాడకూడదని, ఒక ఎకరా పంటకు అవసరమైన మోతాదులోనే వాడాలని పెద్దవంగర వ్యవసాయ అధికారి (ఏఓ) స్వామి నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో సూచించారు.

ఒక ఎకరా పంటకు యూరియా వాడకాన్ని మూడు దఫాలుగా విభజించాలని ఆయన తెలిపారు.మొదటి దశలో (పంట వేసిన 20 రోజులకు) %-% 30 కేజీలురెండవ దశలో (కలుపు తీయగానే) %-% 20 కేజీలుమూడవ దశలో (పొట్ట దశలో) %-% 25 కేజీలు మాత్రమే వాడాలని సూచించారు.

యూరియాను ఎక్కువగా వాడితే గాలిలో ఆవిరైపోయి, కొంత మట్టిలో కలిసిపోయి, మొక్కలకు అందకుండా వృథా అవుతుందని చెప్పారు. అధిక వాడకం వల్ల మొక్కలు ఏపుగా పెరిగి నేలపై పడిపోవడం, పంట కాలం పెరగడం, దిగుబడి తగ్గిపోవడం, చీడపీడల ఉధృతి పెరగడం వంటి సమస్యలు వస్తాయని హెచ్చరించారు. ప్రత్యామ్నాయంగా రైతులు నానో యూరియా వాడాలని సూచించారు. ఆర లీటర్ నానో యూరియా ఒక బస్తా యూరియాకు సమానమని, ఇది వాతావరణం, నేల, నీటిని కాలుష్యం కలిగించదని వివరించారు. నానో యూరియాను అన్ని పంటలపై పిచికారి రూపంలో ఉపయోగించవచ్చని రైతులకు విజ్ఞప్తి చేశారు.